నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 12 ఆగస్టు 2023

అలీసాగర్‌లో ఇద్దరి యువకులపై దాడి

- ఫోన్, డబ్బులు దొంగిలించుకుపోయిన దుండగులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని అలీసాగర్ గ్రామశివారులోని అలీసాగర్ పార్కుకు వెళుతున్న రోనక్, అఖిలేష్ అనే ఇద్దరు యువకులను బుధవారం సాయంత్రం 4:30 నిమిషాలకు అలీసాగర్ పార్క్ వద్ద అన్యమతస్తులైన ఏడుగురు యువకులు రోనక్, అఖిలేష్‌పై దాడిచేశారు. వారి వద్ద నుంచి ఫోన్, డబ్బులు దొంగిలించుకుపోయారు. ఈ విషయాన్ని బాధిత యువకులు జిల్లా నాయకులు ప్రసాద్ పటేల్‌కు తెలపడంతో వెంటనే స్పందించి తమకు అండగా ఉండి ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేసి డబ్బులు, ఫోన్ దొంగలించిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని బాధితులు పోలీసులను కోరారు.

స్కూటీ అదుపుతప్పి ఒకరు మృతి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్‌గల్ గ్రామ శివారులో 161వ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం స్కూటీ అదుపుతప్పి పడిపోవడంతో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన గొల్ల కృష్ణయ్య తన కూతుర్ని కాటేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించాడు. ఈ క్రమంలో తన కూతుర్ని చూసేందుకు కిష్టయ్య కాటేపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో 161వ జాతీయ రహదారిపై పూర్తి అదుపుతప్పి పడడంతో కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్
- ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా.. వినతి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


అధికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్, ఏరియా కార్యదర్శి మోతీ రాం నాయక్ మాట్లాడుతూ.. గాంధారి మండలం మతుసంగెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా భూమిలేని పేద రైతులు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారని, ఆ భూమికి పట్టాలు ఇవ్వాలని సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్నారని, కానీ పట్టాలు ఇవ్వలేదన్నారు. సర్వేనెంబర్119, 175లో 300 ఎకరాలకుపైగా ప్రభుత్వం నుంచి ఆ భూమిని గత 16 సంవత్సరాల క్రితమే గ్రామంలోని కొందరు పెత్తందారులు బోగస్ పట్టాలు తీసుకొచ్చుకొని 'భూమి మొత్తం మాదే'నంటూ కేసులు పెడుతున్నారని, రెవెన్యూ అధికారులు స్పందించి రెండు సర్వే నెంబర్లలో గల భూమిని సర్వే చేసి ఆ భూమి ఎవరిదనేది తేల్చాలన్నారు. ప్రభుత్వ భూమిగా తేలితే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చేసుకున్న తర్వాత భూమిలేని పేద రైతులకు భూమిని పంచాలని డిమాండ్ చేశారు. గ్రామంలో కొంతమంది అధికార, రాజకీయ ధన బలం అండతో భూమి నుంచి పట్టాలు చేసుకున్నారని, ఇది రాష్ట్రవ్యాప్తంగా కూడా చర్చ జరిగిందని దాని దృష్టిలో పెట్టుకొని మిగతా అనేకమంది రైతులను దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన సర్వే చేసి దర్యాప్తు జరిపి పేదల భూములను పేదలకు అప్పగించే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు విన్నవించారు. ఇలాంటి పరిస్థితి చాలా గ్రామాల్లో కూడా ఉందని పేదలను భూములు నుంచి వెళ్లగొడుతున్నారని రాజకీయ ధన బలం ఉన్న వాళ్ళదే పెత్తనంగా దొంగ పాసుబుక్కులను సృష్టించుకుని పేదలను భయపెడుతూ వారి మీద పోలీస్ కేసులు, అదేవిధంగా కోర్టు ద్వారా కేసులు చేపిస్తామని బెదిరిస్తున్నారని ఇలాంటి పేద రైతులను రక్షించ వలసింది ప్రభుత్వమేనని, దీంట్లో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ వెంటనే స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయకులు మధు గేమ్ సింగ్, మల్లేష్, పూరీ బాయ్, రాంసింగ్, చందర్, మాన్ సింగ్, దేవిసింగ్, లక్ష్మీ నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరగబడితే సహించేది లేదు

- జిల్లా అడిషనల్ ఎస్పీ నరేందర్ రెడ్డి
- ఎక్కపల్లిలో కొనసాగుతున్న 144 సెక్షన్
- 15 మందిపై కేసు నమోదు.. 10 మంది రిమాండ్
- భారీగా పోలీస్ బలగాల మోహరింపు


మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ ఎస్పీ

నవతెలంగాణ-లింగంపేట్

చట్టం మీద తిరగబడితే ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తే లేదని లేదని కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎక్కపల్లి గ్రామస్తులు పోలీస్ వాహనంపై దాడి చేసి తొందరపాటు చర్యలకు పాల్పడ్డారన్నారు. గ్రామంలో చాలా మంది అవగాహన ఉన్న వాళ్ళు సైతం చట్టం మీద తిరగబడడం సమంజసం కాదని సూచించారు.

15 మందిపై కేసు నమోదు..

లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామస్తులు అడవులను నరికి వేయడంతో 15 మందిపై కేసు నమోదు చేసినట్టు జిల్లా అడిషనల్ ఎస్పీ నరేందర్ రెడ్డి తెలిపారు.

గ్రామానికి చెందిన లేగల గోపాల్, మాదాసు బాలాగౌడ్, సాయమొల్ల దుర్గ య్య, ఎల్లమల్ల శ్రీకాంత్, లేగల రాజు, లేగల భాగయ్య, లేగల శ్రీను, తొర్రి రవి, గంగమొల్ల గంగయ్య, పరందాములులుతో పాటు ఇతరులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కాగా ఇందులో పదిమందిని రిమాండ్‌కు పంపినట్టు వివరించారు.

కొనసాగుతున్న 144 సెక్షన్..

మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో 144 సెక్షన్ గురువారం నుంచి కొనసాగుతోందని, గ్రామంలో సభలు, సమావేశాలు నిర్వహించడానికి అడవిలో వెళ్లి చెట్లు నరకడం లాంటి పనులు చేపట్టకుండా 144 సెక్షన్ విధించా మని అన్నారు. శుక్రవారం సైతం 144 సెక్షన్ కొన సాగుతోందని వివరించారు. సమావేశంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, అటవీశాఖ ఎఫ్‌డీఓ గోపాలరావు, ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, పలు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

భారీగా పోలీసుల మోహరింపు..

పోలీసులకు, గ్రామస్తుల జరిగిన గొడవ నేపథ్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను లింగంపేట్‌కు తరలించారు. లింగంపేట్ ప్రధాన కూడలి వద్ద చౌరస్తాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- బ్యాడ్జీలు ధరించి నిరసన


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్‌ఎంలు

నవతెలంగాణ-బిచ్కుంద

డీఎస్సీ ద్వారా నియామకమైన తాము గత 20 సంవత్సరాలుగా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తూ కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రోగులకు సేవ చేశామని.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్‌ఎంలు డిమాండ్ చేశారు. జుక్కల్ నియోజకవర్గంలోని పెద్దకొడప్‌గల్, జుక్కల్, బిచ్కుంద, డోంగ్లి మండలాల ఏఎన్‌ఎంలు బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ.. 2002లోనే ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా నియామకమైన తాము పరీక్షల్లో ఉత్తీర్ణులై మెరిట్ ప్రకారం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆర్వోఆర్ అనుసరించి అప్పటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్ఓ అడ్మినిస్ట్రేషన్ అధికారి సారథ్యంలో డీఎస్సీ ద్వారా అర్హత సాధించిన తమకు ఉద్యోగులుగా నియమించారని, ప్రారంభంలో తామూ బేసిక్ పే, డీఏ, హెచ్ఆర్ఏలతో సహా డీఎంహెచ్ఓ కార్యాలయాల నుంచి ట్రెజరరీ ద్వారా పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పొందగా ప్రభుత్వం హెచ్ఆర్ఏ డీఏ తీసివేసి హెచ్ఆర్ఏ యూనిఫామ్ అలవెన్సెస్ ఇవ్వకుండా తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్‌ఎంలు డిమాండ్ చేశారు. జుక్కల్, బిచ్కుంద, డోంగ్లి, పెద్దకొడప్‌గల్ ఏఎన్‌ఎంలు ఫ్లోరెన్స్, రత్నకుమారి, సుజాత, బాలమణి, గంగామణి, అంబికా, శాలు, రేఖ, రేష్మా, రాజమణి, స్వరూప, రుక్మిణి, సరోజ ఉన్నారు.


నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి

నవతెలంగాణ-కోటగిరి

నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ నాయకులు ఎ.విటల్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులు గత కొన్ని రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. కార్మికులకు రావాల్సిన వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు. అనారోగ్యంతో చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఆసియా ఖండంలోనే ప్రసిద్ధిగాంచిన నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులను ఆదుకుంటానని చెప్పి హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకూ ఫ్యాక్టరీ గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్ల గంగాధర్, ధర్మయ్య, మేదరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-తాడ్వాయి


పంటలు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మండలంలోని కృష్ణాజివాడి, దేవాయిపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌లకు చెందిన మొక్కజొన్న శాస్త్రవేత్తలు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. దీని నివారణ కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక వర్షాలతో మొక్కజొన్న పంట ఎదుగుదల లోపించదన్నారు. మొక్కజొన్న పంటలో కలుపు సమస్య అరికట్టడానికి తీసుకోవాల్సిన పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నగేష్ కుమార్, మల్లయ్య, వాణిశ్రీ, సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, సర్పంచ్ భూషణం, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రామ్‌రెడ్డి, రాజిరెడ్డి, రమేష్, అనిల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జింకల సంచారం.. పంటకు నష్టం

- తలలు పట్టుకుంటున్న రైతులు

నవతెలంగాణ-మద్నూర్


పంటచేనుల్లో జింకల పరుగు

మద్నూర్ ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి శివారు ప్రాంతాల్లో జింకల బెడద అధికమవుతోంది. వానాకాలం పంట సాగులో భాగంగా ఈ మండలాల్లో అత్యధికంగా సోయా పంటను సాగు చేశారు. అయితే జింకలు పంటల్లో గుంపులుగా సంచరించడంతో పంటకు భారీగా నష్టం వాటిల్లుతోంది. దీంతో పంట నష్టంపై రైతులు తలలు పట్టుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జింకల సంచారానికి నివారణ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సాగుచేసిన పంటల్లో మందలు మందలుగా జింకలు సంచరిస్తూ.. పంటను తినడమే కాకుండా చేనుల్లో ఎక్కడపడితే అక్కడ మందలకు మందలు చేరి పంటను నాశనం చేస్తున్నాయని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మండలంలోని ఏ గ్రామ శివారులో చూసినా వందల సంఖ్యలో జింకలు మందలు మందలుగా ఉంటున్నాయని రైతులు చెబుతున్నారు. జింకలు రానీయకుండా కాపల ఉన్నా.. ఒక చేనులో నుంచి మరొక చేనులోకి చెంగు చెంగున దూకుతూ పంటను నాశనం చేస్తున్నాయని అంటున్నారు. ప్రభుత్వమే వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలు కలిసిమెలిసి ఉండాలి

- ఎమ్మెల్యే జాజాల సురేందర్
- బుద్ధ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/తాడ్వాయి


ఎల్లారెడ్డి : బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బుద్ధుడు ఆశయాలకనుగుణంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. నునుగొండ శ్రీనివాస్ భూదేవి కుటుంబ సభ్యులు రాష్ట్రపతి అవార్డ్ గ్రహీతలు నునుగొండ వెంకటయ్య జ్ఞాపకార్థం కూతురు విజయలక్ష్మి బుద్ధుడు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఆ విగ్రహాన్ని ఎల్లారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డులో శుక్రవారం బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యానారాయణ, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, కౌన్సిలర్లు రాము, నీల కంఠం, బీఆర్ఎస్ నాయకులు జలందర్‌రెడ్డి, అధిములం సతీష్, పోచయ్య, ఎడ్ల కిషన్, మున్సిపల్ కమిషనర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

తాడ్వాయి : ఈనెల 14న ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించబోయే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 14న కేటీఆర్ ఎల్లారెడ్డి పట్టణానికి రానున్నారని ఆయన సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. కామారెడ్డి రోడ్డులోని జీవధాన్ పాఠశాల పక్కనే సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, నాయకులు సంజీవులు, రాజుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, భూషణం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు బాగుచేసేవరకూ దీక్ష

- 45వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష
- సంఘీభావం తెలియజేసిన కెప్టెన్ కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-రెంజల్


దీక్షలో పాల్గొన్న నాయకులు, రైతులు


నిరసనలో పాల్గొన్న గ్రామస్తులు

తమ రోడ్లను బాగుచేసేవరకూ దీక్ష కొనసాగుతుందని రైతులు స్పష్టం చేశారు. పంటపొలాలకు వెళ్లే రోడ్లను బాగుచేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ముందు రైతులు చేపట్టిన రిలే దీక్ష శుక్రవారం 45వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతు కుటుంబాల దీక్ష వద్దకు చేరుకున్నారు. పెద్దఎత్తున వంటావార్పు చేపట్టారు. దీక్షకు కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ కెప్టెన్ కరుణాకర్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 45 రోజులుగా రైతులు తమ రోడ్లను బాగు చేయాలని దీక్ష చేపట్టినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కిందట ఎమ్మెల్యే రోడ్ల పనులకు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించి శిలాఫలకం వేసి వదిలేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రోడ్ల తాత్కాలిక మరమ్మతుల కోసం తన సొంత ఖర్చులతో సెప్టెంబర్ 1 వరకు కంకర వేయిస్తానని, స్థానిక రైతుల సహాయ సహకారాలుంటే మొరం పనులకు సంబంధించిన ఖర్చులను తానే భరిస్తానని స్పష్టం చేశారు. గత ఎనిమిది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో రైతుల ఆత్మహత్యలు, అకాల వర్షాలు, నష్టపరిహారం ఇవ్వకపోవడం, ఇన్పుట్ సబ్సిడీ లేకపోవడం, యంత్రాలపై సబ్సిడీలు తీసివేశారని ఆయన పేర్కొన్నారు. ఇకనుంచి రెంజల్ మండలంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతానన్నారు. గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి, ఎంపీపీ రజని కిషోర్, జడ్పిటిసి మేక విజయ సంతోష్, స్థానిక నాయకులు గంగాగౌడ్, భాస్కర్‌రెడ్డి, చుక్క రాజుగౌడ్, తిరుపతి బుజ్జి, గోపాల్‌రెడ్డి, అమ్రాద్ శేఖర్, భాస్కర్ రాజు, శంకర్ నాయుడు, రాజేశ్వర్ గౌడ్, బోడ పోశెట్టి, స్థానిక రైతులు పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలోని మాసానిపల్లిలో శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆ సమావేశానికి మద్నూర్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. హాజరైన వారిలో మద్నూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బస్సీ పటేల్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, పెద్దటాక్లి సర్పంచ్ కుటుంబ సభ్యు లు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు గైక్వాడ్ విలాస్, సోమూర్ సర్పంచ్ కుటుంబ సభ్యులు, మిర్జాపూర్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ కాశీనాథ్ పటేల్, చిన్నశక్కర్గ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షులు షేక్ గఫర్ ఎమ్మెల్యేను కలిశారు.

జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై ఉదయ్ కుమార్ వివరాల ప్రకారం.. మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో మోస్రా మండలం చింతకుంట గ్రామానికి చెందిన డి.సాయవ్వ (70) కుటుంబీకులతో చిన్న గొడవపడి మనస్థాపానికి గురై జీవితంపై విరక్తితో గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి మనుమడు డి.గంగాధర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కుప్రియాల్‌ను సందర్శించిన ఎన్‌సీడీ అధికారి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామాన్ని ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి శిరీష శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బి.పి, షుగర్ రోగులతోని మాట్లాడారు. ప్రతి నెల పరీక్షలు చేయించుకొని మందులు విడలని సూచించారు. బి.పి.షుగర్ వ్యాధి గ్రస్తులు క్రమం తప్పకుండా పరిక్షలు చేయించుకునేల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అఫ్రా అఫ్షిన్ ఎ.యన్. యం.ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం అధికారులు ఇంటింటికీ తిరుగుతూ అనాథ పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం అనాథ పిల్లల సర్వే చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, అంగన్వాడీ టీచర్లు స్వరూప, చంద్రకళ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే


శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విగ్రహ ప్రారంభోత్సవం సందర్భంగా కామారెడ్డి శిశుమందిర్ విద్యార్థులు కర్రసాము విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, బత్తుల రాములు, పాలకేంద్రం అధ్యక్షుడు నర్సారెడ్డి, కమలాకర్‌రెడ్డి, గొల్ల ప్రసాద్, కుంట సుభాష్, రవీందర్‌రెడ్డి, హిందూ సేన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వర్ని

గ్రామపంచాయతీ కార్మికులను మానసికంగా వేధిస్తూ, విధుల్లోకి రావద్దని కక్ష సాధింపులకు పాల్పడుతున్న సత్యనారాయణపురం సర్పంచ్ నాగమణి, కార్యదర్శి సాయిలుపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మీడియాతో కార్మికులు మాట్లాడారు.

సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని జైగౌడ సమావేశం నిర్వహించి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళిగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పండరి గౌడ్, మండలాధ్యక్షులు విట్టల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, సభ్యులు నర్సాగౌడ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రెండవ వార్డు పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్, వర్క్ బుక్ పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది సంగీత ఖాందేష్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు, నాయకులు ఖాందేశ్ సత్యం, పాఠశాల చైర్మన్ అనిత పాల్గొన్నారు.

జవాన్‌కు సన్మానం

నవతెలంగాణ-భీంగల్



పట్టణకేంద్రానికి చెందిన నాగేష్ అనే బీఎస్ఎఫ్ జవాన్‌ను బిజెపి నాయకులు శుక్రవారం సన్మానించారు. మేరీ మట్టీ మేరీ అమృత మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాగేష్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి లక్ష్మణ్, సంధ్యారాజ్, తోట ఈశ్వర్, చిన్ని నర్సయ్య,, నరేందర్,గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు ఏఎన్ఎంల ధర్నా

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రెండో ఏఎన్ఎంలు శుక్రవారం రెండో రోజు ధర్నా చేపట్టారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. స్వరూప, వనజ, జమున, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న ఏఎన్ఎంలు

డాక్టర్ల సేవలు నిస్వార్థమైనవి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

అందరికీ అన్నం పెట్టే రైతులు అన్నదాతలైతే అందరికీ పునర్ జీవితం ప్రసాదించే వైద్యులు ప్రాణదాతలని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్స్ సమీపంలో ' డాక్టర్ అసోసియేషన్' బిల్డింగ్ నిర్మాణం కోసం శుక్రవారం జీవన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. మానవాళిని రక్షించే కనురెప్పలు డాక్టర్లు అని ఆయన అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ నిస్వార్ధ వైద్య సేవలు అందిస్తున్న ఇక్కడి వైద్యులు అభినందనీయులన్నారు. ఆర్మూర్ డాక్టర్ల కుటుంబాల కోసం 17 వందల గజాలలో భవనం నిర్మిస్తున్నామని, దీనికోసం త్వరలోనే మరో ఎకరం భూమి కూడా కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. డాక్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేస్తూ ఇప్పటికిప్పుడే 25లక్షల రూపాయలు విడుదల చేస్తున్నామని, మిగిలినవి రెండు నెలల్లోపు ఇస్తామని, రేపే పనులు ప్రారంభించి వచ్చే ఏడాది డిసెంబరు లోగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. ఈ భవనంలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు కూడా ఉంటాయన్నారు. పట్టణంలో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. పట్టణ మంతా పెద్ద ఎత్తున రోడ్లు వేస్తున్నాం. పట్టణంలోని అన్ని ఆసుపత్రులకు అత్యాధునిక రోడ్ల సౌకర్యం కల్పించాలని నిర్ణయించామని, ఈ రోడ్ల నిర్మాణం పనులు నెల రోజుల్లోగా పూర్తవుతావుతాయని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పండిత్ పవన్, పండిత్ ప్రేమ్, అయ్యప్ప శ్రీనివాస్, చాలా ప్రసాద్, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.



బిల్డింగ్ నిర్మాణంకోసం భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే



అధ్యాపకున్ని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సన్మానం

నవతెలంగాణ-భీంగల్

పట్టణకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు పండిత్‌గా పనిచేస్తున్న మండలోజు నర్సింహస్వామి సాహిత్య విభాగంలో డాక్టరేట్ పొందడంతో ప్రిన్సిపాల్ చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కే.శే ఆచార్య గుమ్మన్న బాలశ్రీనివాస మూర్తి పర్యవేక్షణలో నర్సింహస్వామి చేసిన పరిశోధనాంశం డాక్టర్ వెలిచాల కొండలరావు జీవితం వాఙ్మయ సేవ అనే సిద్దాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరో మూడు చెక్ డ్యాంలు మంజూరు

సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాల్కొండ నియోజకవర్గానికి మరో మూడు కొత్త చెక్ డ్యాం లు మంజూరయ్యాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జారీ చేసింది. కమ్మర్‌పల్లి మండలంలో కోనాపూర్ వద్ద రూ.4.10 కోట్లు, రాళ్లవాగుపై కొనాపూర్ వద్ద రూ.3.97 కోట్లు, భీంగల్ మండలం సాలింపురం వద్ద రూ. 6.35 కోట్ల నిధులతో మూడు చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను అడగ్గా కొత్తగా మూడు చెక్ డ్యాం లు మంజూరి చేశారని మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే కప్పల వాగు, పెద్ద వాగు మీద చెక్ డ్యాంలు నిర్మించుకున్నమని మంత్రి అన్నారు. దీంతో వాగులకు ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని, బోర్లలో నీరు సమృద్ధిగా ఉందన్నారు.

గౌడ సంఘ హాస్టల్ ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా వెంకట్ నర్సాగౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణా రాష్ట్ర గౌడకులస్తుల హాస్టల్ 2023-26 కార్యవర్గంలో నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ పెట్రోలియం డీలర్ వ్యాపారి వెంకట్ నర్సాగౌడ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ నగరానికి వస్తున్న విద్యార్థులు ఉండడానికి గౌడ హాస్టల్ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సర నూతన కార్యవర్గంలో జిల్లాకి చెందినా వెంకట్ నర్స గౌడ్ నకి అవకాశం కల్పించారు. వెంకట్ నర్సాగౌడ్ నిజామాబాద్‌లో పెట్రోలియం డీలర్ అసోసియేషన్ నకు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సేవలందించారు. రేపు ప్రమాణ స్వీకారోత్సవం రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరగనుంది.



నియామకపత్రం అందుకుంటున్న నర్సాగౌడ్

తడపాకల్, తాళ్ళరాంపూర్‌లో ఫ్రైడే డ్రైడే



నిలువున్న నీటిని పారబోయిస్తున్న వైద్యుడు

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్, తాళ్ళ రాంపూర్ గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల ప్రాథమిక వైద్యులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త కోసం ఇండ్లలో తిరుగుతూ.. పాత వస్తువుల్లో నిలిచిన నీటిని తీసివేయించామని, దీని వల్ల దోమల లార్వా పెరగకుండా చేయవచ్చని అన్నారు .అనంతరం ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో సూపర్ వైజర్ మారుతి, హెల్త్ అసిస్టెంట్ పండరి, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిన్ను ఓడించడానికి కవితమ్మ రెడీ

- జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ పార్లమెంటు నుండే అరవింద్ పోటీచేయాలని, నిన్ను ఓడించడానికి కవితమ్మ రెడీగా ఉన్నారని జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఎంపీ అరవింద్ చేసిన వాఖ్యలపై జెడ్పీ చైర్మన్ స్పందించి మాట్లాడారు. అరవింద్ ఎంపీగా గెలిచి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్నా పసుపు బోర్డును ఇప్పటికి తీసుకరాలేదని, నియోజకవర్గానికి, జిల్లాకు చేసిందేమి లేదని, అన్ని మోసపూరిత మాటలేనని, ఒక్కో నియోజకవర్గంలో లక్ష డబుబల్ బెడ్ రూమ్ గృహాలను కట్టిస్తానని ఇప్పటివరకు 100 ఇండ్లు కట్టలేదని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసిఓర్వలేకే కేసీఆర్, కేటీఆర్, కవితలపై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తా... లేకుంటే నేనే కొత్తది కట్టిస్తాను అన్నావు.. ఇప్పుడు ఎక్కడకు పోయావని... దమ్ము, ధైర్యం ఉంటే నిజామాబాద్ పార్లమెంటు నుండే పోటీచేయాలని నిన్ను ఓడించడానికి కవితమ్మ రెడీగా ఉన్నారని, డిపాజిట్లు గల్లంతైయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ కాంట్రాక్ట్ ఏఎన్ఎం యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో గల ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కాంట్రాక్టు ఏఎన్ఎం యూనియన్ జిల్లా కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలుగా ఎంపికై పీహెచ్సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయమని డిమాండ్ చేస్తుంటే, వారిని కాదని కొత్త నోటిఫికేషన్ ద్వారా కొత్త వారిని తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్లు రద్దుచేసి ప్రస్తుత కాంట్రాక్టు ఏఎన్ఎం అందరిని కూడా రెగ్యులర్ చేయాలన్నారు. లేకుంటే ఈనెల 16 నుండి సమ్మెకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు, జిల్లా నాయకులు పి.హనుమాన్లు, చక్రపాణి, ఎంఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భారతమ్మ, నాయకులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు మంజూరు

నవతెలంగాణ-సిరికొండ

రురల్ ఎమ్మెల్యే స్వంత గ్రామం చీమన్ పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు బీఆర్ఎస్ మండల కమిటీ ఉపాధ్యక్షులు జితేందర్ సింగ్ ఠాగూర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... చీమన్ పల్లి గ్రామ ప్రయాణ ప్రాంగణం ఆధునీకరణ, బొడ్డు మామిడి చెరువు నుండి మైసమ్మ వరకు డబుల్ రోడ్డు పనులు కాంట్రాక్టర్‌కు అప్పగించారని, త్వరలో ప్రారంభిస్తారని తెలిపారని అన్నారు. హైదరాబాద్‌కు వెళ్లే బస్సు మళ్ళీ సౌకర్యం కల్పించాలని, వేములవాడ, నిజామాబాద్ డిపో మేనేజర్లతో మాట్లాడి రెండు రోజుల్లో బస్సులు ప్రారంభించాలని ఆదేశాలు జారీచేశారు. వెంటనే గ్రామప్రజలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సంగీతారాజేందర్,వార్డు సభ్యులు బషీర్, జమున, రాజు, కొనపురం రాజారెడ్డి పాల్గొన్నారు.

గృహలక్ష్మి గడువును పెంచాలి

- డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలి
- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

గృహలక్ష్మి గడువును పెంచి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఏవోను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మూడు రోజుల గడువు నిర్ణయం చేసి ఆన్లైన్లో అప్లై చేయాలని నిర్ణయించటంతో అనేకమంది అర్హులైన లబ్ధిదారులు కావలసిన సర్టిఫికెట్లు అందక ఆన్లైన్లో అప్లై చేసుకోవటానికి గడువు సరిపోక నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం నెలరోజుల పాటు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవటానికి సమయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాలుగైదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండటంతో తలుపులు, దర్వాజాలు కిటికీలు దొంగలించడం జరుగుతుందని, అద్దాలు పగిలిపోయాయని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని ఆయన అన్నారు. అందువల్ల వాటిని వెంటనే సరిచేసి అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పదిహేను సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతోపాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోవడంతో అనేకమంది నిరుపేదలు కిరాయి భరించలేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ఇండ్ల పట్టాలను జీవో నెంబర్ 58 ప్రకారం వెంటనే ఇవ్వాలని, గతంలో ఇంటి పట్టాలు ఇచ్చి ఇప్పుడు మాత్రం వారికి స్థలం కబ్జాదారుల కింద ఇంటి టాక్సను వసూలు చేయడం సరైంది కాదని అన్నారు. వారందరికీ ఇంటి యజమానులుగా నిర్ణయించి ఇంటి పన్నులను వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పై సమస్యలను పరిష్కరించాలని లేకుంటే లబ్దిదారులతో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు నగర నాయకులు దేరంగుల కృష్ణ, మరియు సందీప్, పవన్ పాల్గొన్నారు.



ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైద్యవిద్య కోసం 50 వేల సహాయం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ నందు సెక్యూరిటీగా పనిచేస్తున్న గంగాధర్ కుమారుడు సిద్దార్థ్ నీట్ 2023లో 404 మార్కులతో ఆల్ ఇండియా లెవల్లో 17,296 ర్యాంకు సాధించగా వైద్య విద్యలో సీటు వచ్చింది. ఫీజు చెల్లించగలిగే స్తోమత లేనందున ఎంబీబీఎస్ సీటు వదులుకునే ఆలోచన చేసిన సమయంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ ఫీజుకు 50 వేల రూపాయలను నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర ప్రభుత్వ వైద్య కళాశాల తరపున ఆ విద్యార్థికి శుక్రవారం సహాయం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమోహన్ రావు, డాక్టర్ సుధాకర్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధుసూదన్, ఆఫీస్ సూపరింటెంట్ పి.నాగరాజు, జి.గంగాధర్, మినిస్ట్రీయల్ సిబ్బంది ఆర్థికంగా చేయూతనందించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న మెడికల్ కళాశాల విద్యార్థులు

బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలని టీడీపీ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వర్ని చౌరస్తా, బోయగల్లి ప్రాంతంలో ఆయన మాట్లాడుతూ.. ఒక ఇంట్లో ముగ్గురికి పెన్షన్లు ఇస్తున్నారు, కానీ పెన్షన్‌కు అర్హులైన వారికి అసలుకే ఇవ్వడం లేదని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో ప్రతి మహిళకు ఆర్థిక పరపతికోసం మహిళా సంఘాలను ఏర్పాటుచేసి పుణ్యం కట్టుకున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలని అన్నారు. కార్యక్రమంలో కల్లెడ గంగాధర్, షేక్ అహ్మద్, శంకర్ ముదిరాజ్, నవతే నర్సయ్య, అశోక్ అర్సపల్లి, హరీష్, సాయిలు, కలిం, ఇమ్రాన్ చౌష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి ఆరు మొక్కల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ సక్కారం పెండే ప్రభాకర్ మహిళ సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి ఆరు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా కనీసం ఆరు మొక్కలనైనా నాటాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జులేఖ, గ్రామ మహిళ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు అందజేస్తున్న సర్పంచ్

దళితులు కేసీఆర్ మాట నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దళితులందరు కేసీఆర్ మాట నమ్మి మళ్ళోసారి మోసపోకండని, దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ మళ్ళోసారి దళితులకు గృహలక్ష్మి, ఇండ్లు ఇస్తానని మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బిఆర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి నిఖిల్ సాయి చౌరస్తా వరకు వెళ్లి చౌరస్తాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బీఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుడినే చేస్తానని, రాష్ట్రంలో ఉన్నా దళితులందరికీ మూడెకరాల భూమి ఇస్తానని దళితులను నమ్మించి అధికారంలోకి వచ్చారన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ మళ్ళోసారి దళితులకు గృహలక్ష్మి ఇండ్లు ఇస్తానని మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, కుమారస్వామి, సాయి, ఎడ్ల బాలకృష్ణ, సాయినాథ్ పవర్, గౌతమ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌వి టక్కు.. టమారా వేషాలు

- కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల నుండి చేయలేని పనులు ఈ మూడు నెలలలో ఎలా చేస్తాడని, మళ్ళీ ఎలక్షన్లు వచ్చాయి కాబట్టి ఇటువంటి టక్కు టమారా వేషాలు వేస్తాడని కాంగ్రెస్‌పార్టీ నాయకులు భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్కాపూర్ తండాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చాయని అన్నారు. కేసీఆర్‌కు దళితులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. తను ఉండడానికి ప్రగతి భవన్ కట్టుకోవడానికి 9 ఎకరాలు, వందల కోట్ల రూపాయలు ఖర్చు, సెక్రటేరియట్‌కు వందల కోట్లు ఖర్చు పెట్టాడు కానీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మాత్రం అందరికీ ఇవ్వలేకపోతున్నాడని తెలిపారు. అదే రైతులకు మద్దతు ధర లేదని, సొసైటీ ద్వారా కేవలం క్వింటాలుకు 1800రూపాయలు మాత్రమే వచ్చాయన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2500రూపాయలు ఇస్తామని తెలిపారు. ఎవరికైనా జాగ ఉంటే వారికి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ అజెండా చూసి ఓట్లు వేసికాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావాలని తెలిపారు. అనంతరం కొంతమంది యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు



మాట్లాడుతున్న భూపతిరెడ్డి

అనుమతి లేని పాఠశాలలో చదవొద్దు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అనుమతి లేని పాఠశాలలో చదివి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, ఏఐయస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, గిరిజన విద్యార్థి సంఘం జైత్రాం రాథోడ్ అన్నారు. శుక్రవారం నాయకులు పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ పట్టణంలోని వినాయకనగర్ కాలనీలో శ్రీ చైతన్య స్కూల్ ప్రభుత్వ గుర్తింపు లేకుండా 8,9,10వ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. యంఇఓకు ఫిర్యాదు చెయ్యడంతో 8నుండి 10వరకు తరగతులను వెంటనే మూసివేయలని, ఆ తరగతి పిల్లలను దగ్గరలోగల మరో పాఠశాలలో చేర్పించాలని అన్నారు.

నారాయణ పాఠశాలలో నమూనా ఎన్నికలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో నమూనా ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జీఎం గోపాల్ రెడ్డి, పాఠశాలల జిల్లా ఏజీఎం శివాజీ, పాల్గొని విద్యార్థులకు ఎన్నికల నమూనాపై అవగాహన కల్పించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్, జూనియర్ హెడ్ బాయ్, జూనియర్ హెడ్ గర్ల్స్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో 1వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎన్నికలలో 9వ తరగతి విద్యార్థులు హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్, 5వ తరగతి విద్యార్థులు జూనియర్ హెడ్ బాయ్, జూనియర్ హెడ్ గర్ల్స్‌గా పోటీ చేశారు. కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపల్స్, కో- ఆర్డినేటర్స్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నమూనా ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు క్రీడాసామగ్రి వితరణ



క్రీడాసామగ్రి అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలకు గ్రామానికి చెందిన సుంకరి మురళి క్రీడా సామాగ్రి వితరణ చేశారు. క్రీడ సామాగ్రి అవసరం ఉందని పాఠశాల ప్రత్యేక అధికారిని గంగమణి అడగ్గానే స్థానిక బిఆర్ఎస్ నాయకుడు సుంకరి మురళి వెంటనే స్పందించారు. రెండు వాలీబాల్స్, వాలీబాల్ నెట్, ఐదు టెన్నికాయిట్స్, 10 స్కిప్పింగ్ సామాగ్రిని కొనుగోలు చేసి కేజీబీవీ ప్రత్యేక అధికారాణికి అందించారు. వాటిని శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిలకు పంపిణీ చేశారు. సుంకరి మురళికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు హల్దే శ్రీనివాస్, జగన్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

ఎమ్మార్వోను కలిసిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిర్మల్ నుండి నూతనంగా వచ్చిన ఎమ్మార్వో జే. అనురోధ్ ను రూరల్ మండలం ముత్తకుంట మాజీ సర్పంచ్, నిజామాబాద్ జిల్లా మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పోశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి బోకేను అందజేశారు. ఈసందర్భంగా పలు అంశాల పైన చర్చించారు.

బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యమని సర్పంచ్ సక్కారం అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బషీరాబాద్ లో భీంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, శంకర్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బి.మహేష్, నాయకులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంపు

ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గృహ లక్ష్మీ" పథకంలో భాగంగా ఇండ్ల నిర్మాణం కోసం అర్హులైన వారు ఈ నెల 14 వరకు దరఖాస్తులు చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 10వ తేదీ నాటికే దరఖాస్తులకు గడువు ముగిసిందని, అయినా ఈ పథకం నిరుపేదలందరికి వర్తింప చేయాలనే ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. కావున ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోలేనివారు బోధన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆగస్టు 14 వరకు దరఖాస్తులు సమర్పించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

దోస్పల్లిలో అనాథ పిల్లల సర్వే

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని దోస్పల్లి గ్రామంలో సర్పంచ్ సునితా పటేల్ ఆధ్వర్యంలో అనాథ పిల్లల సర్వేను అంగన్‌వాడీ, ఆశాలు చేపట్టినట్టు జేపీఎస్ జాదవ్ మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పింకుబాయి, అంగన్‌వాడీ టీచర్ శైలజ, ఆశావర్కర్ బశ్వవ్వ, జీపీ సిబ్బంది లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే చేపడుతున్న అధికారులు

హాస్టల్, కళాశాలల అభివృద్ధికి కృషి చేయాలి

- **ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ హాస్టళ్లను, కళాశాలలను బోధన్ ఎమ్మెల్యే తక్షణమే సందర్శించి వాటి సమస్యలు పరిష్కరించడంతో పాటు పూర్తిగా అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలకు, హాస్టళ్ల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే బోధన్ డివిజన్లోని ప్రభుత్వ కళాశాలల్లో, పాఠశాలల్లో టీచర్లు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మధుమాలంచ కళాశాలకు ప్రత్యేకంగా నూతన భవనాలను నిర్మించాలని శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను, హాస్టళ్లను మరమ్మతులు చేయాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులను కేటాయించి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలన్నారు. మధుమలాంచ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆకతాయిలు మద్యం సేవించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే చదువుకున్న పాఠశాలకే సరైన ప్రహరీ గోడ, కనీసం నైట్ వాచ్మెన్లు లేకపోవడం విడ్డూరమని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సాయికుమార్, నాయకులు మహేష్, ప్రశాంత్, రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను కలిసిన తహసీల్దార్

నవతెలంగాణ-బోధన్

మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గంగాధర్ శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం అందించారు. బోధన్ మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తహశీల్దార్ గంగాధర్ కు సూచించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-మద్నూర్

అధిక మాసాన్ని పురస్కరించుకొని మద్నూర్ మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మద్నూర్ మేజర్ సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షులు సురేష్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మండల ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మండల అధికారులు ఆయా పార్టీల నాయకులు వ్యాపారవేత్తలు వారి కుటుంబ సభ్యులు బంధువులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గాం గ్రామపంచాయతీలో సర్పంచ్ పార్ధవాని సాయి రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన అభినయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన చికిత్స నిమిత్తం రూ.22 వేల చెక్కును అందజేసినట్టు పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ తమ సాయ సహకారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, డైరెక్టర్ కదిర్ భాష, రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ నాయకులు అశ్వత్ హైమద్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని దళితులకు వారి సొంత స్థలంలో ఫంక్షన్‌హాల్ నిర్మాణం నిమిత్తం స్థానిక బీఆర్ఎస్ నాయకులు జొన్న శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు గులని ఎల్లయ్య, బక్క చంద్రయ్య, ఎనిగే శ్రీరాములు, బక్క ఇమ్మానియేల్, బర్రెమ్ బాలరాజ్, జంగం లక్ష్మణ్, బక్క జ్యోతి రాజ్, చిలుక దేవయ్య, వడ్డేపల్లి సామెల్, జంగం బాలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు



అధికారులు లేక ఖాళీగా కుర్చీలు

నవతెలంగాణ-వర్ని

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఉపాధిహామీ అధికారుల గదిలో ఏ ఒక్క సిబ్బంది శుక్రవారం లేరు. దూర ప్రాంతాల నుంచి ఉపాధి హామీ మేట్లు మాస్టర్లు చేత పట్టుకొని కార్యాలయంలో వేచి ఉండి అధికారులు రాకపోవడంతో ఇంటికి తిరుగివెళ్లారు. ఉపాధి హామీ అధికారులు ఒక్కరైనా వస్తారని కార్యాలయం ముందు గంట తరబడి వచ్చి చూసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఉపాధి హామీ కూలీలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- **మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈనెల 14వ తేదీన ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనను ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న మున్సిపల్ శాఖ, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు కేటీఆర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలోని సర్పంచులకు, ఎంపిటిసిలకు, సింగల్‌విండో చైర్మన్‌లకు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ పాలకవర్గాలు, సింగల్‌విండో డైరెక్టర్లు అలాగే ప్రజలను కూడా నేతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గాంధారి మార్కెట్ చైర్మన్ సత్యం, గాంధారి మాజీ జెడ్పిటిసి తనజీ రావు, ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీను నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఓపికగా.. ఆదరిస్తూ

నవతెలంగాణ-బోధన్



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే పదవి అంటేనే నిత్యం బిజిబిజీగా ఉండే పదవి.. కానీ బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ మాత్రం తన విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటారు. ఏ గ్రామంలో పర్యటించినా ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి సమస్యల పరిష్కరానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తుంటారు. అందుకు నిదర్శనమే ఈ ఫోటో. శుక్రవారం ఎమ్మెల్యే తన నివాసానికి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. తనను కలవడానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ చర్యలు చేపట్టారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు ఎవరు సాటిలేరని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.

నేటి చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పిట్లం

నూతన పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నేడు నిర్వహించనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రూపు సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకునేందుకు పోరాటం తప్ప వేరే మార్గం లేదన్నారు. పోరాటాల ఫలితంగానే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పెన్షన్ విధానాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో జరిగిన సాధారణ ఎన్నికలలో పాత పెన్షన్ పునరుద్ధరించిన పార్టీలకే పట్టం కట్టారని అన్నారు. అందుకుగాను పోరాట ఫలితంగా మన రాష్ట్రంలో ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ సాధించుకునేందుకు చలో హైదరాబాద్ అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో 13న నిర్వహించనున్న చలో కొరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని చేనేత సహకార సంఘం మండల అధ్యక్షులు సన్నపుల కృష్ణ (మధు) తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. మండలంలోని అన్నారం, గోద్‌మేగావ్, తిమ్మానగర్ గ్రామాల చేనేత సహకార సంఘం కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శంకర్, గుర్రపు బాలరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్మీ జవాన్‌కు సన్మానం

నవతెలంగాణ-బోధన్

ఆజాదీకా అమృత్ కార్యక్రమంలో భాగంగా, మేరీ మట్టి మేరీ దేశ్ వీరులకు వందనం పేరుతో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో శుక్రవారం బోధన్ పట్టణంలో విశ్రాంత ఆర్మీ జవాన్‌కు ఘనంగా సన్మానించారు. అలాగే మట్టి ప్రమిదలు చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే దీపం వెలిగించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శి కందికట్ల శ్రీనివాస్, సింధి విజయ్, ముస్త్యాల హరికృష్ణ, నారోజు వెంకటరమణ చారి, మల్లెపూల గంగాధర్, కటికల మోహన్, సందీప్, కన్న, శ్రీనివాస్, పెరిక వెంకటేష్, నిమ్మ శ్రీనివాస్, మల్లారం దత్తు, బింగి సాయికుమార్, భూమన్న, కళ్యాణ్, సాయి, వెండి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తానాకలాన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

- **శిబిరానికి అనూహ్య స్పందన**

నవతెలంగాణ-ఎడపల్లి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

మండలంలోని తానాకలాన్ గ్రామంలో శుక్రవారం ప్రతిభ ఆసుపత్రి నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ పాల్ద భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బిల్లా సుమలత అనిల్‌రెడ్డి ఉచిత ఆరోగ్య శిబిర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీపీ, షుగర్ ఇతర అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న రోగులు శిబిరానికి చేరుకొని పరీక్షలు నిర్వహించుకున్నట్లు ప్రతిభ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఉచిత ఆరోగ్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ప్రతిభా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నందువలన ఉచిత మెగా సదస్సును నిర్వహించారు. ఇందులో బీపీ, షుగర్, ఈసీజీ తగు పరీక్షలను రోగులకు నిర్వహించారు. మందులు ఉచితంగానే పంపిణీ చేశారు. ఇందులో 10 హాస్పిటల్ డాక్టర్ గౌతమ్, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బిల్లా సుమలత అనిల్‌రెడ్డి, ఆకుల సురేష్, ఆకుల మనోజ్, ప్రతిభా హాస్పిటల్ మేనేజర్ శ్రీధర్, వెంకటేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో 100 మంది నుంచి 150 మంది వరకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్టు ప్రతిభ హాస్పటల్ వైద్యులు గౌతం తెలిపారు. అనంతరం సర్పంచ్ పాల్ద భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అనిల్‌రెడ్డి, ఆకుల సురేష్, గ్రామ యువకులు ప్రతిభ ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బిల్ల సుమలత అనిల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు ప్రతిభ ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీరో అకౌంట్ బ్యాంకు ఖాతాలు అందజేత



ఖాతాలు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాల ఆరు నుంచి పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు జీరో అకౌంట్ బ్యాంకు ఖాతాలను బ్యాంకు మేనేజర్ ఆర్ఎల్ఎన్ శాస్త్రి శుక్రవారం అందజేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఉపకార వేతనాల కోసం ఈ ఖాతాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. మండలంలోని పల్లె సమగ్ర సేవ కేంద్రాల నుంచి వాటిని అందజేసినట్టు వివరించారు. పల్లె సేవ కేంద్రం నిర్వాహకులు రాజశేఖర్, విమల, సవిత, మమత నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, విద్యార్థులకు జీరో అకౌంట్ ఖాతాలను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆధార్ కార్డులతో పాటు పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను ఆధారం చేసుకుని వాటిని పంపిణీ చేసినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ నాగరాజ్, విద్యా కమిటీ సభ్యులు సిద్ధ సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమస్యలు పరిష్కరించాలి

- **ఆర్డీఓకు వినతి**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమలాంచ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు బోధన్ డివిజన్ ఇంచార్జ్ అంజలి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని, అలాగే డిగ్రీ కాలేజ్‌లో కొత్త భవనం నిర్వహించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, కృష్ణ, ప్రశాంత్, హనుమంత్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా గోగినేని హనుమంతరావు

నవతెలంగాణ-కోటగిరి



బాధ్యతలు స్వీకరిస్తున్న హనుమంతరావు

లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులుగా 2023-24 సంవత్సరానికి గానూ కోటగిరి గ్రామానికి చెందిన గోగినేని హనుమంతరావు గురువారం ఎన్నికయ్యారు. ఎడపల్లి సరూర్ గార్డెన్లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డి మాజీ గవర్నర్ లయన్ సూర్యరాజ్ చేతుల మీదుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని హనుమంతరావు పేర్కొన్నారు. సెక్రటరీగా జానకిరావు, కోశాధికారిగా అనిల్ కుమార్, పిఆర్ఓ పత్తి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు చింతావర్ నిశాంత్, భాస్కర్, శ్రీనివాసరావు, ఉదయ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- **జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శశికళ**

నవతెలంగాణ-కోటగిరి



వసతిగృహాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా అధికారిణి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శశికళ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని శశికళ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హాస్టల్ అధికారి నరహరిని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని పేర్కొన్నారు. వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామానికి చెందిన సరోజ, రాజయ్య దంపతుల కుమార్తె హైదరాబాదులోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో నాలుగో సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న శ్రీహర్షితకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డి డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు గురువారం సాయంత్రం ఎడపల్లిలోని సరయు కన్వెన్షన్‌లో జరిగిన సమావేశంలో రూ.20వేలు ఆర్థిక సహాయం శ్రీహర్షిత తండ్రి రాజయ్యకు అందజేశారు. హర్షిత తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ కుమార్తెను ఉన్నత చదువులు చదివించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ వంతు ఎల్లవేళలా కృషి చేస్తామని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వేమూరి లక్ష్మి పేర్కొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ఎం.నాగరాజ్ ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం అందజేశారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఏకరూప దుస్తులను అందజేసినట్టు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నప్ప, సంతోష్, సురేష్, దామల, సంతోష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రయినేజీ పనులు ప్రారంభం



డ్రయినేజీ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో సీసీ డ్రయినేజీ పనులను జడ్పిటిసి మేక విజయ సంతోష్, ఎంపీపీ రజిని కిషోర్, సర్పంచ్ పార్ధ వాణి సాయిరెడ్డి ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.మూడు లక్షలు మంజూరు కాగా ఆ నిధులతో డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రుక్మిణి, సంతోష్, కిషోర్, పాషా, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ రెవెన్యూ డివిజనల్ అధికారిగా వినోద్ కుమార్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి అరుణ జ్యోతి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బిసి జిల్లా అధ్యక్షురాలు వీణ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆదర్శ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

అరవింద్‌కు ఈ సారి డిపాజిట్ కూడా దక్కదు

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

అరవింద్ రాబోయే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన డిపాజిట్ కూడా దక్కదని, అంతకుముందు ఏదో అడ్డి మార్ గుడ్డి నిషాన్‌లో గెలిచారని రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడిన్నారు దానివల్ల నిజమాబాద్ జిల్లా 10 సంవత్సరాలు వెనుకకు వెళ్ళిందని తెలిపారు. తాము ప్రజల్లో ఉంటే అరవింద్ సోషల్ మీడియాలో ఉంటారు ఎప్పుడో.. ఎక్కడ ఉంటాడో తనకే తెలియదని అన్నారు. కేసీఆర్ ని జైలుకు పంపుతాను అన్న రేవంత్ ఈసారి తనే జైలుకు వెళ్ళాడు ఇప్పుడు కెసిఆర్‌కు పిండం పెడతా అని అంటున్నాడు.. అది ఆయనకే పిండం పెట్టొచ్చు అని అన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- బీఎల్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారంమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్ కార్మికులకు, శానిటేషన్ జవాన్ లకు కనీస వేతనం రూ. 19,500 నైపుణ్యం కలిగిన సిబ్బందికి తగిన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్‌టీయూ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఖమ్మం, రామగుండం ఇతర మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ లో కనీస వేతనం 19,500 సూపర్ వైజర్స్, వర్క్ ఇన్స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీస్ సీనియర్ , జూనియర్ అసిస్టెంట్ల కు 22,500 హెవీ వెహికల్స్ డ్రైవర్ లకు 23, 885 ఇస్తున్నారని తెలిపారు. ఈవేతనాలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే వారికి కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్ టియు జిల్లా అధ్యక్షులు కె.మధు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, నాయకులు రాహుల్, యాదయ్య, వసంత్, మురళి, శ్రీశైలం,బి. శంకర్, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

మంచిప్ప ప్రాజెక్టు కమీషన్ల కోసమే

- మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి
- గడపగడపకు కాంగ్రెస్



మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి

నవతెలంగాణ-మోపాల్

రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అందజేస్తుందని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి అన్నారు. మండలంలోని మంచిప్ప గ్రామంలో శుక్రవారం గడపగడపకూ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులకు కాంగ్రెస్ ప్రభుత్వమే భరిస్తుందని, ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ అందిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వానికే తమ అమూల్యమైన ఓటు వేస్తూ గెలిపించాలని కోరారు. మంచిప్ప ప్రాజెక్టును కేవలం కమిషన్ల కోసమే తప్ప రైతుల కోసం కాదని అన్నారు. ప్రభుత్వం దీన్ని దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పెంచి ప్రజధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. కేవలం పైపులు తెచ్చి ప్రాజెక్టు పక్కన పెట్టినందుకు 80శాతం నిధులు ఆపైపులు తయారు చేసిన మెగా కంపెనీకి ఇచ్చారని తెలిపారు. రూరల్ నియోజకవర్గం లో లక్షా30వేల ఎకరాల నష్టం వాటిల్లుతున్న కూడా ఎమ్మెల్యేకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఐదుకలక్షల కోట్ల అప్పుల్లో ఉందని అప్పులు ఇవ్వడానికి కూడా ప్రపంచ బ్యాంక్ కానీ ఇతర బ్యాంకులు ముందుకు రావడంలేదని, అప్పు పుడితే తప్ప కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు వచ్చే పరిస్థితి లేదని, రాష్ట్రంలో ఏ పనులు కూడా జరిగే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. 9 సంవత్సరాలుగా చేయని పనులు 90 రోజులు చేయడం సాధ్యం ఎలా అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికీ రైతుబంధు డబ్బులు ఇవ్వలేదని అకౌంట్లో పడలేదని అన్నారు. కార్యక్రమంలో రాజారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సింగంపల్లి మరియు మంచిప్ప గ్రామ అధ్యక్షులు గనుగుల శ్రీనివాస్, మహమూద్ మాజీ ఎంపిటిసి వెంకట్రావు తదితర గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాతావరణంవల్లే సోయాచిక్కుడుకు తెగుళ్లు

- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు
- హసకొత్తూర్‌లో పంట పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హస కొత్తూర్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల అనుసంధానంతో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సోయాచిక్కుడు క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సురేష్, సస్య రక్షణ శాస్త్రవేత్త పి. విజయ్ కుమార్ సోయాచిక్కుడు క్షేత్రాలను పరిశీలించారు. పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ అధిక వర్షాభావ పరిస్థితుల తర్వాత పొడి వాతావణం వల్ల సోయా చిక్కుడు పంటలో కాండం కుళ్లు, పల్లాకు తెగుళ్ల ఆశించి పంట నష్టం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు కాండం ఈగ, పెంకు పురుగు కూడా ఒక మోస్తరు వరకు ఆశించిందన్నారు. కాండం కుళ్లు వల్ల పొలాల్లో పంట గుంపులు గుంపులుగా చనిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. దీని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు/లీటరు నీటికి చొప్పున లేదా ఉధృతి ఎక్కువగా ఉంటే ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ టేబ్యుకొనజోల్ 0.4 గ్రాములు/లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. పల్లాకు తెగుళ్ల ఆశించడానికి తెల్ల దోమ కారణమని, వైరస్ వ్యాప్తి వల్ల ఇది సోకుతుందన్నారు. తెల్ల దోమ నివారణకు అసిటమెప్రిడ్ 0.2 గ్రాములు లేదా డైఫెన్త్యురాన్ 1.25 గ్రాములు, లీటరు నీటికికలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చని తెలిపారు. పెంకు పురుగు, కాండం ఈగ నివారణకు థయోమిథాక్సం లాండ సైహాలోత్రిన్ 0.25 మిల్లీమీటర్లు లేదా క్లోరంట్రనిలిప్రోల్ లాండ సైహాలోత్రిన్ 0.4 మిల్లీమీటర్లు/లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేస్కొని నివారించుకోవచ్చని తెలిపారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సురేష్ మాట్లాడుతూ.... సోయా చిక్కుడులో సూక్ష్మ పోషక లోప నివారణకు 19:19:19, 10 గ్రాములు/లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మండల వ్యసాయాధికారిణి లావణ్య మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి పంట నష్టపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి రామ్, సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ నోముల నరేందర్, సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, రైతులు సామ నవీన్, హరీష్, రాజేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కాంట్రాక్ట్ ఎంపీహెచ్ (ఎఫ్)ను రెగ్యులర్ చెయ్యాలి

- నోటిఫికేషన్ 2023ను రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- నుడా చైర్మన్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఎం పి హెచ్ ఎఫ్ ను రెగ్యులర్ చేయాలని నోటిఫికేషన్ 23 రద్దు చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిహెచ్ఎ(ఎఫ్) పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ 2/2023ను జారీ చేసిందన్నారు. 1,520 పోస్టుల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని, కాంట్రాక్ట్ సర్వీసెస్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 20 మార్కులు సర్వీస్ వెయిటేజి ఇచ్చారని, మిగిలిన 80 మార్కులు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారని తెలిపారు. . వయస్సు పరిమితి 44 ఏండ్లు, ఎస్సి, ఎస్టీ, బిసి తదితరులకు అదనంగా ఐదేళ్ల సడలింపు ఇచ్చారని అన్నారు. నోటిఫికేషన్ ప్రకారం 4సేండుల్ల దాటిన వారు అప్లై చేసుకోవడానికి కూడా అర్హులు కారని, ఇటువంటి నిబంధనల వల్ల కాంట్రాక్ట్ సర్వీసులో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎం, ఇసి ఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, హెచ్ఎ ఏఎన్ఎంల పేరిట పనిచేస్తున్న సుమారు 5 వేల మందికి న్యాయం జరగదన్నారు. 20 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరినీ ఖాళీ పోస్టుల్లో సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చేయడం వల్ల న్యాయం జరుగుతుందన్నారు. గతంలో వీరంతా డిఎస్సి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికై పని చేస్తున్నారని తెలిపారు. మళ్ళీ పరీక్ష రాయమనడం న్యాయం కాదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకురాలు పుష్ప, ధన, కవిత, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా సురుకుట్ల విజయ్



నియామక పత్రం అందజేస్తున్న నరాల సుధాకర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగ విజయ్ ను నియమించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, గత అధ్యక్షుడు కొయ్యాడ శంకర్ స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చెయ్యడంతో విజయ్‌ను యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగ నియమించినట్టు నరాల సుధాకర్ తెలిప్పారు. ఈ సందర్భంగా గత అధ్యక్షుడిగా కొయ్యాడ శంకర్ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యువతకు మార్గదర్శకులుగ నిలబడ్డారని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. నిబద్ధతతో ఎన్నో బీసీ సభలను విజయవంతం చేసారని బీసీ సంఘం నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు. వారందరికి కొయ్యాడ శంకర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దర్శనం దేవేందర్, లక్ష్మీనారాయణ రాజు, కోడూరు స్వామి, వెంకటేశ్, సదానంద్, బగ్గలి అజయ్, పోశెట్టి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

నెలకు సరిపోయే మాత్రలు అందించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి వ్యాధిగ్రస్తునికి నెలకు సరిపోయే మాత్రలను అందించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ అన్నారు. అసంక్రమిత వ్యాధుల మాత్రల పంపిణీ శుక్రవారం మండలంలోని చేపూర్ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంక్రమిత వ్యాధులు బీపీ, షుగర్‌కు ఆరోగ్య శాఖ నుండి వ్యాధిగ్రస్తులకు తగు మందులను ఉచితంగా పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి వ్యాధిగ్రస్తునికి క్రమం తప్పకుండా నెలనెలా మాత్రలను అందజేయాలని ఆదేశించారు. చిన్నచిన్న వ్యాయామాలు చేయడం ద్వారా ఈ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని వ్యాధిగ్రస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుల్తానా. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్

ఎమ్మార్వోను కలిసిన జడ్పీటిసి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నూతనంగా వచ్చిన నిర్మల్ నుంచి బదిలీ అయి నిజామాబాద్ మండలానికి వచ్చిన ఎమ్మార్వో అనురోధ్‌ను నిజామాబాద్ మండల జడ్పిటిసి తన అనుచరులతో వచ్చి మర్యాదపూర్వకంగా బొకే అందజేశారు. అలాగే మండలంలోని అభివృద్ధి అంశాలపైన చర్చించినట్లు సమాచారం. ఎమ్మార్వో కూడా ఎటువంటి అభివృద్ధి పని ఉన్న సహకరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వైస్ఎం పీపీ అన్నం సాయిలు, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్, ఆర్ఐ హరీష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని మాణిక్ బండార్ గ్రామంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మండల పశువైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే, డా.ఉమామ సెహర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రైతులు తమ పశువులకు నట్టల నివారణ మందులను వేయించాలని తెలిపారు. కొత్త గడ్డి తినడం వల్ల, కుంటల్లో నిలువ ఉన్న నీటిని త్రాగడం వల్ల పశువుల దొబ్బకు నట్టలు చేరుతాయని దాని నుంచి రక్షించడం కోసం ముందు జాగ్రత్తగా నట్టాల నివారణ మందులను వేయించాలని అన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది విఎల్ఓ టి. వినీత, జేవిఓ గంగజమున, విఏ పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్, గోపాల మిత్రులు బేగ్, దిలీప్ పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న పశువైద్యులు

నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే కేసిఆర్‌కు తగిన బుద్ధి చెప్తాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే కేసిఆర్‌కు తగిన బుద్ధి చెప్తాం అని బీజేవైఎం జిల్లా అధ్య క్షులు సం దగిరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నగరంలోని పూలంగ్ చౌరస్తా వద్ద బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని యువమోర్చా నాయకులు రాస్తారోకో నిర్వహించి, కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సందగిరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నిరుద్యోగులను నిండా ముంచుతుందని అన్నారు. 56 నెలల నుంచి నిరుద్యోగ భృతి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. పాలన మరిచి ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్‌ను రోడ్డుకి ఈడుస్తామని హెచ్చరించారు. వైన్స్ టెండర్ల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదన్నారు. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహణ కొంత సమయం కేటాయించాలని అన్నారు. ఇప్పటివరకు పాఠశాలలో బుక్స్ రాలేవన్నారు. ఏదో తూతూ మంత్రంగా నోటిఫికేషన్ ఇచ్చి అప్పటి మాత్రాన పరీక్షలు పెట్టడం కాదని, అన్ని పరీక్షలు ఒకేసారి కాకుండా విడుతల వారీగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శు లు ఆమందు విజయ్ కృష్ణ, మందుల బాలు, రాష్ట్ర అడిషనల్ కార్యదర్శి ఎర్రం సుధీర్, అసెంబ్లీ కన్వీనర్ చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, నాగ సురేష్, జిల్లా కార్యదర్శి సతీష్ రెడ్డి మండల అధ్యక్షులు సాయి కుమార్, నాయకులు పాల్గొన్నారు

కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్ క్లబ్ అఫ్ నవనాథపురం లయన్స్ కంటి ఆస్పత్రిలో జరుగుతున్న కంటి చికిత్సలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మోహన్ దాస్ శుక్రవారం పరిశీలించారు. 32మందికికంటి పరీక్షలు, తొమ్మిది మందికి కంటి ఆపరేషన్స్ చేస్తున్నట్లు వైద్యులు శ్రీనివాస్, బుజంగారెడ్డి తెలిపారు. పండ్లు, బిస్కెట్స్, కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. ర్యక్రమంలో లయన్ కొంగి మనోహర్ పాల్గొన్నారు.

రాజేశ్వర్‌రావుకు మంత్రి వేముల శభాకాంక్షలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మంత్రుల నివాస సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావుకు మంత్రి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తనపై ఉంచిన బాధ్యతలు గుర్తెరిగి నమ్మకాన్ని నిలిపేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులు,బిఆర్ఎస్ఎల్పి ఇంచార్జి రమేష్ రెడ్డి ఉన్నారు.